క్లుప్తంగా

నకిలీ వస్తువులు విక్రయిస్తున్నారని ఫిర్యాదు

ఇచ్చోడ: మండల కేంద్రంలోని సాయిరాం రాజ్ అనే ఎలక్ట్రానిక్ షాపు యజమాని నకిలీ వస్తువులు విక్రయిస్తుండడంతో కంపెనీ ఐపీ ఇన్వెస్టిగేషన్ అధికారి నాగేశ్వర్‌రావు బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గత కొంత కాలంగా ఒరిజినల్ గోల్డ్‌మాడల్ ఎంసీబీల పేరు మీద నకిలీవి విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఉపాధ్యాయులను నియమించాలని వినతి

తాంసి: భీంపూర్ మండలంలోని అంతర్గాం ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలని గ్రామస్తులు బుధవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. 114 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారని తెలిపారు. విద్యార్థులు నష్టపోకుండా చూడాలని, వెంటనే ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ ఖాదర్, గ్రామస్తులు నరేష్, కపిల్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

22న ఆత్మీయ సమ్మేళనం

ఉట్నూర్: నేతకాని కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈనెల 22న గోదావరిఖనిలో నిర్వహించే నేతకాని ఆత్మీయ సమ్మేళనాన్ని నేతకాని కులస్తులు విజయవంతం చేయాలని తెలంగాణ నేతకాని మహార్ సమన్వయ కమిటీ కన్వీనర్ ఆర్‌కే అన్నారు. బుధవారం ప్రెస్‌భవన్‌లో సమ్మేళనం పోస్టర్ విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఒత్తిడి పెంచుతామన్నారు.

టీఎస్ ఎంఎఫ్‌సీ చైర్మన్‌ను కలిసిన మున్సిపల్ చైర్మన్

కైలాస్‌నగర్: రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఇంతియాజ్ ఇషాక్‌ను మున్సిపల్ చైర్మన్ జోగుప్రేమేందర్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని టీఎస్ ఎంఎఫ్‌ఎస్ చైర్మన్ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మైనార్టీలకు అందిస్తున్న రుణ పరిమితిని పెంచాలని విన్నవించారు. కంప్యూటర్ శిక్షణ కేంద్రానికి మున్సిపల్ చైర్మన్ 11 కంప్యూటర్ యూనిట్లను అందజేయగా, వాటికి సంబంధించిన అనుమతులు జారీ చేయాలని కోరారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకుడు మహ్మద్ అత్తరుల్లా ఉన్నారు.

గాదిగూడ ఇన్‌చార్జి ఎంపీడీవోగా సాయిప్రసాద్

నార్నూర్: గాదిగూడ మండల ఇన్‌చార్జి ఎంపీడీవోగా బుధవారం ఎంపీవో సాయిప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయనను ఎంపీపీ ఆడ చంద్రకళ రాజు, వైస్ ఎంపీపీ యోగేశ్‌లు సన్మానించారు. గాదిగూడ మండలంలో అత్యధికంగా ఆదివాసీలు ఉంటారని, వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు కిరణ్‌నాయక్, డిగాంబర్, దేవ్‌జీ, బలిరాం పాల్గొన్నారు.

విద్యుత్‌శాఖ ఏఈగా సంతోష్

బేల: మండల విద్యుత్ శాఖ ఏఈగా సంతోష్ మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నిజామాబాద్ జిల్లా నుంచి బేల సెక్షన్‌కు బదిలీపై వచ్చారు. సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ ఏఈ మధన్, జైనథ్ ఏఈ నగేష్, సబ్ ఇంజనీరు వినోద్, లైన్ ఇన్స్‌స్పెక్టర్ రమేష్, జేఎల్‌ఎం మనోహర్, సిబ్బంది మేషక్, మహేష్, రాము, కిష్టన్న పాల్గొన్నారు.

రేంజర్ల రాజేష్‌ను అరెస్టు చేయాలి

నేరడిగొండ: చదువుల తల్లి సరస్వతీ దేవి గురించి అసభ్యంగా మాట్లాడిన రేంజర్ల రాజేష్ అనే అరెస్టు చేయాలని విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్, హిందూ వాహిని నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ.. హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడటం సరికాదన్నారు. కార్యక్రమంలో నాయకులు పెరుమండ్ల సురేష్, సోలంకి సాయి కిరణ్, సాబ్లే సంతోష్ సింగ్, రాథోడ్ రాజశేఖర్, సందీప్, బక్రే శేకర్, జాట్వే శ్రీను పాల్గొన్నారు.

మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

కైలాస్‌నగర్: కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ శ్రమను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి, ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వెంకట నారాయణ డిమాండ్ చేశారు. ఈనెల 11న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగనున్న తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రథమ మహాసభల పోస్టర్‌ను బుధవారం భీంపూర్ కేజీబీవీలో విడుదల చేశారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షురాలు దుర్గం కళావతి, జిల్లా కార్యదర్శి సుల్తానా, ఉపాధ్యక్షురాలు ఎస్. శ్రీవేజ, సురేఖ, నర్మదా పాల్గొన్నారు.




మంచు సోయగం..

జిల్లాలో చలి తీవ్రత ఒక్కసారిగా పెరిగింది. ఉదయం, సాయంత్రం పొగ మంచు రహదారులను కమ్మేస్తుంది. దీంతో వాహనదారులకు రోడ్డు కనిపించక ఇబ్బంది పడుతున్నారు. చెరువులోని నీరు ఆకాశానికి తాకిందా అన్నట్లుగా మంచు కురుస్తోంది.
- సాక్షి, ఫొటోగ్రాఫర్, ఆదిలాబాద్

టీఎల్‌ఎంతో అర్థవంతమైన బోధన

జైనథ్: టీఎల్‌ఎం (టీచింగ్ లర్నింగ్ మెటీరియల్) ద్వారా విద్యార్థులకు అర్థవంతమైన బోధన అందించడం సాధ్యమౌతుందని ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో నిర్వహించిన మండలస్థాయి టీఎల్‌ఎం మేళాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉపాధ్యాయులు తయారు చేసిన టీఎల్‌ఎంలను పరిశీలించారు. ఈవిధానం ద్వారా విద్యార్థులు కష్టంగా భావించే గణితం సబ్జెక్టులను సులభంగా నేర్చుకునే వీలుంటుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దుమాల దేవన్న, ఎంపీటీసీ కొడిచర్ల సుదర్శన్, సర్పన్ లింగారెడ్డి, సెక్టోరియల్ అధికారి నర్సయ్య, ఎంఈవో నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



టీఎల్‌ఎం మేళాను పరిశీలిస్తున్న ఎంపీపీ



ప్రదర్శనలు ఇస్తున్న ఉపాధ్యాయులు

సిరికొండ: మండల కేంద్రంలో టీఎల్‌ఎం మేళాను బుధవారం ఇన్‌చార్జి ఎంఈవో ఉదయ్‌రావు ప్రారంభించారు. మండలంలోని ఉపాధ్యాయులు టీచింగ్ లర్నింగ్ మెటీరియల్‌ను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా తయారు చేసి ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ పెందుర్ అమృత్‌రావు, ఎస్సై నీరేష్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణరెడ్డి, నైతం జైతు, ఆశన్న, మహేందర్, జగన్ పాల్గొన్నారు.

బేల: మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం టీఎల్‌ఎం మేళా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావుత్ మనోహర్ ప్రారంభించారు. జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి నర్సయ్య ప్రదర్శనలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఠాక్రే వనిత గంభీర్, ఎంఈవో గంగుల శ్రీనివాస్, సర్పంచ్ ఇంద్రశేఖర్, నాయకులు పాల్గొన్నారు.

ప్రయోగ విద్యతోనే బంగారు భవిష్యత్

నార్నూర్: ప్రయోగ విద్యతోనే విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాట వేయవచ్చని ఎంఈవో రాపల్లి ఆశన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సైన్స్, వైజ్ఞానిక మేళా నిర్వహించారు. టీఎల్‌ఎం విద్యాబోధన ద్వారా విద్యార్థులకు సులువుగా అర్థం అవుతుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అరుణ, చిన్నప్పారెడ్డి, మధుకర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బోథ్: మండల కేంద్రంలోని రైతువేదికలో బుధవారం టీఎల్‌ఎం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వారు తయారు చేసిన మెటీరియల్‌ను ప్రదర్శించారు. ప్రతీ సబ్జెక్టు నుంచి ఐదు మెటీరియల్‌ను ఎంపిక చేసి జిల్లాస్థాయికి పంపిస్తామని ఎంఈవో భూమారెడ్డి తెలిపారు. తహసీల్దార్ అతికోద్దీన్, ఇన్‌చార్జి ఎంపీడీవో లక్ష్మణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్

ఆదిలాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలోని కొలాం ఆశ్రమోన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన ట్రైబల్ వెల్ఫేర్ డివిజనల్ స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. ఆదిలాబాద్ డివిజన్ పరిధిలోని 14 గిరిజన ఆశ్రమ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఐటీడీఏ డీడీ దిలీప్ కుమార్, డీఈవో ప్రణీత విద్యార్థుల ప్రయోగాలను పరిశీలించారు. ఈసందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఇందులో రిసోర్స్ మేనేజ్‌మెంట్, అగ్రికల్చర్, ఫుడ్ సేఫ్టీ, హెల్త్, న్యూట్రిషీయన్, మ్యాథమెటిక్స్ ఫర్ క్వాలిటీ లైఫ్, సోషల్ యూటీలిటి ప్రాడక్ట్స్‌కు సంబంధించిన ప్రయోగాలను ప్రదర్శించారు. హెల్త్, ఫుడ్‌సేఫ్టీ ప్రయోగంలో తోషం పాఠశాలకు చెందిన మహేష్ మొదటి స్థానం, బేల పాఠశాలకు చెందిన యువరాజ్ రెండో స్థానం నిలిచారు. అగ్రికల్చర్‌లో ఆశ్రమ పాఠశాల ఆదిలాబాద్ మొదటి స్థానం, రెండవ స్థానంలో వాన్‌వాట్, రిసోర్స్ మేనేజ్‌మెంట్‌లో ఆశ్రమ పాఠశాల అందర్‌బంద్ మొదటి స్థానం, బాలికల ఆశ్రమ పాఠశాల ఆదిలాబాద్ రెండో స్థానంలో నిలిచారు. మ్యాథమెటిక్స్‌లో బాలికల ఆశ్రమ పాఠశాల ఆదిలాబాద్ మొదటి స్థానంలో, రెండో స్థానంలో వాన్‌వాట్, సోషల్ యూటిలిటీ ప్రయోగంలో ఆశ్రమ పాఠశాల బేల మొదటి స్థానంలో, రెండో స్థానంలో ఆశ్రమ పాఠశాల వాన్‌వాట్ నిలిచింది. కార్యక్రమంలో జిల్లా గిరిజన క్రీడల అధికారి కోరెడ్డి పార్థసారథి, జిల్లా సైన్స్ అధికారి రఘు రమణ, ఐటీడీఏ ఏటీడీవో నిహారిక, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రదర్శనలను తిలకిస్తున్న అదనపు కలెక్టర్

సీహెచ్‌వో పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ఎదులాపురం: ఎన్‌హెచ్‌ఎం విభాగంలో మిడిల్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ (ఎంఎల్‌హెచ్‌పీ) సబ్ సెంటర్‌లలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్ ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలతో దరఖాస్తు ఫారం నింపి, ఈనెల 7లోగా కార్యాలయంలో సమర్పించాలన్నారు.

అతిథి అధ్యాపకుల కోసం..

ఎదులాపురం: పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ జలగం అనిత ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ అప్లికేషన్స్ సబెక్టులో ఒకటి, పొలిటికల్ సైన్స్ సబెక్టులో ఒకటి చొప్పున ఖాళీలు ఉన్నాయన్నారు. సంబంధిత సబ్జెక్టులో 55 మార్కులు, ఎస్సీ, ఎస్టీ వారు 50 మార్కులతో ఉత్తీర్ణత కలిగి ఉండాలన్నారు. అభ్యర్థులు ఈనెల 7న నేరుగా సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు.

సంక్షిప్త వార్తలు

టీపీసీసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జిల్లా నాయకులు

ఎదులాపురం: సికింద్రాబాద్ బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజి సెంటర్‌లో బుధవారం టీపీసీసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ధరణి, హాత్‌సే హాత్ జోడో అభియాన్ ఎన్నికల కమిషన్, మీడియా, సోషల్ మీడియా అవగాహనపై ఒక రోజు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఇందులో జిల్లా నుంచి మాజీ మంత్రి రాంచంద్రారెడ్డి, నాయకులు డాక్టర్ నరేష్ జాదవ్, జెడ్పీటీసీ గణేశ్ రెడ్డి పాల్గొన్నారు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

ఇచ్చోడ: విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఇచ్చోడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సాగర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాల్లో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. అన్నం తినే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ జాదవ్ కై లాస్, తదితరులు పాల్గొన్నారు.

బ్యాగులు పంపిణీ

ఇంద్రవెల్లి: మండలంలోని ముత్నూర్ గ్రామంలోని గురుకులం విద్యార్థినులకు బుధవారం సర్పంచ్ తుమ్రం బాగుబాయి బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి, విద్యార్థులకు మెరుగైన విద్యానందించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్ చంద్రకళ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

జంగుబాయి దర్శనానికి గిరిజనులు

నార్నూర్: ఆదివాసీ గిరిజనుల ఆరాధ్యదైవం జంగుబాయి దైవదర్శనానికి బుధవారం బాబేఝరి గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజనులు కాలినడకన వెళ్లారు. ప్రతీ ఏడాది పుష్యమాసంలో కెరిమెరి మండలంలోని పరందోలి అటవీ ప్రాంతంలో ఉన్న జంగుబాయిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అక్కడ మొక్కు తీర్చుకున్న తరువాతే ఇతర కార్యక్రమాలు ప్రారంభిస్తామని గ్రామ పెద్దలు రాము పటేల్ తెలిపారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

బేల: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో బుధవారం టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్‌ను బుధవారం ఎంఈవో గంగుల శ్రీనివాస్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శివ్వన్న, మండల అధ్యక్షుడు జయకర్, సుగుణాకర్, నరేష్, పొచ్చిరాం, దేవిదాస్ పాల్గొన్నారు.

బోథ్: టీఎస్ యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను బుధవారం ఎంపీపీ తుల శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఎంఈవో భూమారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్, ఎఫ్‌ఎస్‌ఎల్ నోడల్ అధికారి పోశెట్టి, ఇన్‌చార్జి ఎంపీడీవో లక్ష్మణ్, ఎంపీవో జీవన్ రెడ్డి, భైరి సతీష్, అప్పాల శ్రీనివాస్‌రెడ్డి, సురేష్, వీణ, మధుసూధన్ రెడ్డి, మోహన్ రెడ్డి, రాజేశ్వర్, జ్యోతి, ఈశ్వర్ పాల్గొన్నారు.

జైనథ్: మండల కేంద్రంలో ఎమ్మార్సీ కార్యాలయంలో పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణకుమార్, మండల అధ్యక్షుడు సీమర్ల నర్సయ్య, ఎంపీడీవో గజానన్ రావ్, సర్పన్ లింగారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: మండలంలోని ముత్నూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను జెడ్పీటీసీ ఆర్క పుష్పలత ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి నారాయణ, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు ఆడే ప్రేమ్‌దాస్, ప్రధాన కార్యదర్శి గేడం నాందేవ్, జాదవ్ జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

వనాలతోనే వాతావరణ సమతుల్యం



అటవీ ప్రాంతంలో పర్యటిస్తున్న విద్యార్థులు

నేరడిగొండ: వనాలతోనే వాతావరణ సమతుల్యం ఏర్పడుతుందని ఎఫ్‌ఆర్‌వో గణేష్ అన్నారు. బుధవారం నేరడిగొండలోని సరస్వతి శిశు మందిర్, జెడ్పీఎస్‌ఎస్ పాఠశాలల విద్యార్థులు వడూర్ అటవీ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అడవుల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫార్మర్ అగ్రిమార్టు తనిఖీ

తలమడుగు: మండలంలోని సుకిండి గ్రామంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫార్మర్ అగ్రిమార్ట్ (సూపర్ మార్కెట్)ను బుధవారం డీజీఎం శ్రీనివాస్ తనిఖీ చేశారు. ప్రతీరోజు ఎంతమంది వస్తున్నారు. కౌంటర్ ఎంత అవుతోందని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాబార్డు డీడీఎం రావుఫ్, ఏజీఎం సుమన్, ఇంతియజ్, ముడుపు దామోదర్‌రెడ్డి, తాంసి బ్యాంక్ మేనేజర్ రవి, సీఈవో శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

కిట్లు పంపిణీ

తాంసి: భీంపూర్ మండలంలోని కరంజి(టి) ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలోని ఫైలేరియా బాధితులకు బుధవారం కిట్లు పంపిణీ చేశారు. ఆరోగ్య ఉప కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 12 మందికి సర్పంచ్ సాత్విక పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తీర్ణాధికారి జ్ఞానేశ్వర్, సూపర్‌వైజర్ గంగాధర్, ఏఎన్‌ఎం సుజాత పాల్గొన్నారు.

విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి

ఇచ్చోడ: విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఇచ్చోడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సాగర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాల్లో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. అన్నం తినే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ జాదవ్ కైలాస్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని మరింత బలోపేతం చేయాలి

బోథ్: మండలంలో బీజేపీని మరింత బలోపేతం చేయాలని బోథ్ నియోజకవర్గ పాలక్ కోమటిరెడ్డి రాంరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈనెల 7న నిర్వహించే వర్చువల్ మీటింగ్ ఏర్పాట్లపై సమీక్షించారు. బోథ్ మండల ఇన్‌చార్జి సాకటి దశరథ్, మండల అధ్యక్షుడు సుభాష్ సూర్యను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఆమ్టే మాధవ్, పిడుగు అశోక్ రెడ్డి, తుకారాం, బారె భోజన్న, బోరె రవీందర్, మడి నారాయణ, ప్రవీణ్, కుర్మె రాజన్న, తూము సూర్యం, రమేష్, రోహిత్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

అటెన్షన్ ప్లీజ్.. చెత్త తొలగించండి సారూ?



బజార్‌హత్నూర్: మండల కేంద్రంలోని శివాజీనగర్‌లో పారిశుధ్యం నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ఆ దారిగుండా పాఠశాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పారిశుధ్య పనులు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

సంబంధిత అధికారి: మహేందర్‌రెడ్డి, ఎంపీవో, బజార్‌హత్నూర్, ఫోన్: 96030 67148

‘ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి’

ఆదిలాబాద్: రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా.. బీజేపీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ ప్రభారీ బద్దం లింగారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా కార్యాలయంలో బుధవారం నియోజవర్గ బూత్ స్థాయి సమావేశానికి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అధికార బీఆర్‌ఎస్‌ను గద్దె దించి బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేయాలన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీల వైఫల్యం, అవినీతిపై నిరంతరం పోరాడాలన్నారు. ఈనెల 7న బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం బూత్ స్థాయి అధ్యక్షుడు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జిలు, నాయకులు, కార్యకర్తలతో వర్చువల్ మీటింగ్‌లో పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో ఆదినాథ్, వేణుగోపాల్, అంకత్ రమేష్, జోగు రవి, దినేష్ మటోలియా బోయర్ విజయ్, మయూర్ చంద్ర, ఎన్రాల నగేష్, లాలా మున్న, లోక ప్రవీణ్‌రెడ్డి, సోమ రవి, రాజేష్, సంతోష్, రాందాస్, రవిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బద్దం లింగారెడ్డి

మహాసభలు విజయవంతం చేయండి

ఆదిలాబాద్: టీయూడబ్ల్యూజే హెచ్143 రాష్ట్ర, జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని యూనియన్ జిల్లా అధ్యక్షుడు బేత రమేష్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ప్రింట్‌మీడియా ప్రెస్‌క్లబ్‌లో బుధవారం సభల పోస్టర్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈనెల 8, 9 ,10 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్నటుతెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి నివాస స్థలాలపై చర్చించడం జరుగుతుందన్నారు. గ్రామీణ, పట్టణ పాత్రికేయులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అన్వర్, కార్యదర్శి రమాకాంత్, నాయకులు తేజ శంకర్, జగన్, నరేష్, కిరణ్, నరేష్‌రెడ్డి, కిరణ్, ఖిజర్ అహ్మద్ అమ్ముబాయ్, అస్మత్ పాల్గొన్నారు.



పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

కంచెలు మంజూరు చేయాలని వినతి

బోథ్: మండలంలో ఆయిల్‌పాం మొక్కలను అడవి పందులు నాశనం చేస్తున్నాయని మండల కేంద్రానికి చెందిన రైతులు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, కలెక్టర్ సిక్తా పట్నాయక్, డీఆర్‌డీవో పీడీ కిషన్, జిల్లా ఉద్యానవన అధికారి శ్రీనివాస్‌లను కలిసి విన్నవించారు. మొక్కలను కాపాడుకోవడానికి ప్రభుత్వం సబ్సిడీపై జాలి కంచె మంజూరు చేయాలన్నారు. నాశనం చేసిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు అందించాలని కోరారు. కార్యక్రమంలో రైతులు బొడ్డు శ్రీనివాస్, కోల శ్రీకాంత్, ఎల్క రాజు, కుమ్మరి రాజు, లంక రాజేశ్, సోమ శంకర్, రాజారాం, రైతులు పాల్గొన్నారు.



మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని కలిసిన రైతులు

ఆడబిడ్డలకు వరం ‘కల్యాణలక్ష్మి’



చెక్కులు పంపిణీ చేస్తున్న రావుత్ మనోహర్



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆత్రం సక్కు

బేల: కల్యాణలక్ష్మి పథకం ఆడ బిడ్డలకు వరమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావుత్ మనోహర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దేశంలో అన్ని వర్గాల ప్రజలకు అందించేందుకు సీఎం కేసీఆర్ ముందుకెళ్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఠాక్రే వనిత గంభీర్, మండల కోఆప్షన్ సభ్యుడు తన్వీర్‌ఖాన్, డిప్యూటీ తహసీల్దార్ వామన్, ఆర్‌ఐలు గీత, నారాయణ, సర్పంచ్ ఇంద్రశేఖర్, సతీష్ పవార్, ఠాక్రే మంగేష్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

నార్నూర్: ఆపదలో ఉన్న నిరుపేదలకు సాయం అందించేందుకు సీఎం కేసీఆర్ ముందుంటారని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో మండల కేంద్రానికి చెందిన ఉపేందర్‌కు మంజూరైనా రూ.30 వేల చెక్కును అందజేశారు.

విద్యార్థులకు ప్రోత్సాహక చెక్కులు..

బేల: మండలంలోని సదల్‌పూర్ గ్రామంలోని ఎస్టీ బాలికలు గురుకులం ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ప్రోత్సాహక చెక్కులు పంపిణీ చేశారు. ఈ చెక్కులను ఆర్‌సీవో గంగాధర్, ఎంపీపీ ఠాక్రే వనిత గంభీర్‌లు, ఒక్కొక్కరికి రూ.1,050 చెక్కులను మొత్తం 150మంది విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పెందుర్ శారద రాందాస్, ఎంపీటీసీ కొడపే అరుణ్, ప్రిన్సిపాల్ ఆగస్టీన్, సీఆర్టీలు పాల్గొన్నారు.

‘ఎలాంటి అవినీతికి పాల్పడలేదు’

ఆదిలాబాద్: బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ఎలాంటి అవినీతికి పాల్పడలేదని బీఆర్‌ఎస్ బోథ్ నియోజకవర్గ అధికార ప్రతినిధి కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. ఎమ్మెల్యే ఎస్‌వోసీ భూములను కబ్జా చేసి అమ్ముతున్నారని, దళితబంధు, దళితబస్తీ పథకంలో అవినీతికి పాల్పడుతున్నారని వస్తున్న వార్తలు అసత్యమన్నారు. సమావేశంలో వెంకటేష్, నాగయ్య, క్రిష్టరెడ్డి, బ్రహ్మనంద్ పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
ఆదిలాబాద్
99516 02888
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఆదిలాబాద్ : కె.రమేష్ - 8019715058
బోథ్ : ఖాజా మొయినొద్దీన్ - 7997958184
టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899